# 89.

పల్లవి: ఉదయ సాయంత్రములలో
మా స్తుతి స్తోత్రములు ప్రభు

1. నీ సిలువ రక్తమును బట్టి – వాసిగ పరమును తెరచితివి
యేసుప్రభువా నీ ప్రేమ కొరకు
మా స్తోత్రములర్పించెదము ॥ఉదయ॥

2. కృపకనికరములు గల దేవా – ఎప్పుడు మారని మా దేవా
అల్ఫా ఓమేగ నీవే – అర్పింతుము వందనములను ॥ఉదయ॥

3. ఫలభరితముగా జేసితివి – ఇల యౌవ్వన జీవితమెంతో
కలిగించితివెంతో తృప్తి – కలకాలము నీకే స్తుతులు ॥ఉదయ॥

4. నేర్పించితివి వాక్యమును – కూర్చితివి నీ త్రోవలో
బ్రోచి త్రోవ యిదే యనిన – కూర్చి చెల్లింతుము స్తోత్రం॥ఉదయ॥

5. రాజాధి రాజువు నీవే – పూజాధికారివి నీవే
పూజింతుము నిన్నే యిలలో – ముజ్జగములలో హల్లెలూయా